క్లుప్తంగా

దర్గాకు తరలివచ్చిన భక్తులు


ప్రార్థనలు చేస్తున్న భక్తులు

కౌతాళం: మండల కేంద్రంలో మత సామర స్యానికి ప్రతీకగా వెలుగొందుతున్న జగద్గురు ఖాదర్‌లింగ స్వామి దర్గాకు గురువారం భక్తులు అధిక సంఖ్యలో వివిధ ప్రాంతాల నుంచి తరలివచ్చి భక్తి శ్రద్ధలతో ప్రత్యేక ఫాతెహాలు సమర్పించారు. దర్గా పరిసరాలు భక్తులతో నిండిపోయాయి. తెల్లవారుజామున ఐదు గంటలకు దర్గా ధర్మకర్త సయ్యద్ మున్నపాషా చిష్తీ, పీఠాధిపతి ఖాదర్‌బాషా చిష్తీ స్వామి సమాధికి గంధం పూసి ప్రత్యేక ఫాతెహాలు చేపట్టారు. అధిక శాతం మంది భక్తులు పిండి వంటలు వండి నైవేద్యం సమర్పించారు.

పారిశుద్ధ్య కార్మికులకు సన్మానం


కార్మికులను సన్మానిస్తున్న దృశ్యం

కౌతాళం: గ్రామాలను శుభ్రంగా ఉంచడంలో పంచాయతీ కార్మికులు కీలకమని ఎంపీడీఓ రాజేంద్ర ప్రసాద్, సర్పంచ్ పాల్‌దినకర్ అన్నా రు. స్వచ్ఛతాహీ -సేవ కార్యక్రమంలో భాగంగా గురువారం స్థానిక పంచాయతీ కార్యాలయంలో కార్మిక సిబ్బందిని ఘనంగా సన్మానించారు. వారు మాట్లాడుతూ ఇక నుంచి ప్లాస్టిక్ వాడకాన్ని పూర్తిగా తగ్గించాలని కోరారు. డి ప్యూటీ ఎంపీడీఓ రాజశేఖర్, కార్యదర్శి ప్రకా శం,సచివాలయ సిబ్బంది, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

పరిసరాలను శుభ్రంగా ఉంచుకుందాం


పారిశుద్ధ్య కార్మికుల వైద్య పరీక్షలను పరిశీలిస్తున్న డీఎల్‌పీఓ తిమ్మక్క

నందవరం : పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని డీఎల్‌పీఓ తిమ్మక్క పేర్కొన్నారు. గురువారం మండలంలోని కనకవీడు గ్రామంలో స్వచ్ఛతాహీ సేవ కార్యక్రమంలో భాగంగా మండల అధికారులు, డీఎల్‌పీఓ చీపురు పట్టి రోడ్లను శుభ్రం చేశారు. అనంతరం పారిశుద్ధ్య కార్మికులకు వైద్య పరీక్షలు చేయించి వారిని సన్మానించారు. ఆమె మాట్లాడుతూ సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఇన్‌చార్జి ఎంపీడీఓ కృష్ణమూర్తి ఈఓపీఆర్డీ సందీప్, సీహెచ్ఓ బలరాముడు, పంచాయతీ కార్యదర్శి రామారావు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

ఫీజు రీయింబర్స్‌మెంట్ విడుదల చేయాలి



ధర్నా నిర్వహిస్తున్న డీఎస్‌ఎఫ్ నాయకులు


ఆదోని రూరల్: పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు రూ.6,400 కోట్లు విడుదల చేయాలని డీఎస్‌ఎఫ్ రాష్ట్ర నాయకుడు ఢణాపురం ఉదయ్ డిమాండ్ చేశారు. గురువారం పట్టణంలోని ఎమ్మిగనూరు సర్కిల్‌లో ధర్నా నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ పేద విద్యార్థుల ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటివరకు విడుదల చేయకపోవడం సరికాదన్నారు.డీఎస్‌ఎఫ్ డివిజన్ అధ్యక్షుడు నవీన్, మండలాధ్యక్షుడు వర్మ, నాయకులు, కిరణ్, సుకుమార్, సాయి, రాజ్‌కుమార్, చరణ్ పాల్గొన్నారు.

పౌష్టికాహారం తీసుకోవాలి

ఎమ్మిగనూరురూరల్: ప్రతి ఒక్కరై సరైన పోషకాహారం తీసుకుంటే ఆరోగ్యంగా ఉంటారని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ నీలమ్మ పేర్కొన్నారు. గురువారం మండలంలోని సోగనూరు గ్రామంలో గర్భిణులు, బాలింతలు, మహిళలు, గ్రామస్తులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ నెల రోజులు పాటు జరిగే పోషణ్ కార్యక్రమాల్లో చెప్పే విషయాలను పాటించాలని కోరారు. వర్కర్లు చిట్టెమ్మ, ఉమాదేవి, శశికళ, షర్మిల, ఏఎన్‌ఎం ఆదిలక్ష్మీ పాల్గొన్నారు.

కార్మికులకు సంక్షేమ పథకాలివ్వాలి

ఎమ్మిగనూరుటౌన్: మున్సిపాలిటీలోని పారిశుద్ధ్య కార్మికులకు సంక్షేమ పథకాలు వర్తింపజేసి ఆదుకోవాలని సీఐటీయూ మండల కార్యదర్శి రాముడు,ఏపీ మున్సిపల్ వర్కర్స్ ఎంప్లాయీస్ యూనియన్ అధ్యక్ష, కార్యదర్శులు నాగరాజు, ఇస్మాయిల్ డిమాండ్ చేశారు. గురువారం పట్టణంలో నిర్వహించిన పారిశుద్ధ్య కార్మికుల సమావేశంలో వారు మాట్లాడారు. కార్మికుల పిల్లలకు తల్లికి వందనం పథకాన్ని వర్తింపజేయాలని, అలాగే.. రేషన్ కార్డులు,ఇళ్ల స్థలాలు, వికలాంగుల, వృద్ధాప్య పింఛన్లు అందజేసి ఆదుకోవాలన్నారు.కార్మికులు మల్లికార్జున, ఆరిఫ్, ఖాజ, గోరబాషా పాల్గొన్నారు.


ఎమ్మిగనూరు వీవర్స్ కాలనీలో గజలక్ష్మిగా అమ్మవారు


గాయత్రీ అలంకారంలో ఫారెస్ట్‌లైన్ అంబాభవానీ మాత


లక్ష్మీ నారాయణస్వామి అలంకరణలో వాసవీమాత


కలర్ బియ్యం అలంకరణలో శ్రీ పేట వీరభద్రేశ్వరస్వామి


కాత్యాయినీ అలంకారంలో ఎంఎం కాలనీలోని మాతా పరమేశ్వరిదేవి


కలుగొట్లలో కాత్యాయని దేవిగా దుర్గాదేవి


సోమలగూడూరులో అన్నపూర్ణదేవిగా పెద్దమ్మ దేవి


గురజాల క్షేత్రంలో అన్నపూర్ణదేవిగా పార్వతీ దేవి

శాకంబరిగా మంచాలమ్మ


మైసూర్ బేడలు, సగ్గుబియ్యం అలంకరణలో శ్రీ మహాయోగి లక్ష్మమ్మవ్వ


ఉప్పరహాల్‌లో కాత్యాయనిగా అమ్మవారు


కాత్యాయనీ దేవి అలంకరణలో శాంభవీ దేవి


కాత్యాయని దేవి అలంకరణలో అమ్మవారు


మంచాలమ్మను దర్శించుకున్న శ్రీమఠం పీఠాధిపతి

మంత్రాలయం రూరల్ : దేవి శరన్నవరాత్రుల ఉత్సవాల్లో భాగంగా నాల్గో రోజు గురువారం గ్రామ దేవత మంచాలమ్మ శాకంబరి దేవిగా, ఆర్య వైశ్యా సంఘం ఆధ్వర్యంలో వాసవీమాత కాత్యాయని దేవిగా భక్తులకు దర్శనమిచ్చారు. గ్రామ దేవత మంచాలమ్మను వివిధ రకాల కూరగాయాలు, ఆకుకూరలతో ప్రత్యేకంగా అలంకరించారు. ఆయా ఆలయాల్లో అమ్మవార్లకు జలాభిషేకాలు, కుంకుమార్చన, పంచామృతాభిషేకంతో విశేష పూజలు చేపట్టారు. మంచాలమ్మను శ్రీమఠం పీఠాధిపతి సుబుదేంద్ర తీర్థులు దర్శించుకున్నారు.

ఎమ్మిగనూరుటౌన్: స్థానిక వీవర్స్ కాలనీ మైదానంలో వివేకానంద సంస్థ సభ్యులు ఏర్పాటు చేసిన మండపంలో అమ్మవారు గజలక్ష్మి అలంకారంలో, వాసవీమాత ఆలయంలో కాత్యాయని దేవిగా భక్తులకు దర్శనమిచ్చారు.

కోసిగి: మండలంలోని కందుకూరు గ్రామంలో శాంభవీ దేవి గురువారం కాత్యాయనీ దేవి అలంకరణలో దర్శనమిచ్చారు. అర్చకులు మల్లికార్జున స్వామి ఆధ్వర్యంలో అమ్మవారికి జలాభిషేకం, పంచామృతాభిషేకం, నూతన వస్త్రాలంకరణ గావించారు.

నందవరం : గురజాల రామలింగేశ్వర స్వామి ఆలయంలో అమ్మవారు అన్నపూర్ణేశ్వరి దేవిగా, సోమలగూడూరు గ్రామంలో పెద్దమ్మ దేవి అన్నపూర్ణ దేవిగా భక్తులకు దర్శనమిచ్చారు. గురజాలలో పురోహితులు హంపేష్ స్వామి, సోమలగూడూరులో పురోహితులు శ్రీధర్ స్వామి, ఆలయ పూజారి తిరుమల రెడ్డి ఆధ్వర్యంలో అమ్మవారికి ప్రత్యేకాలంకరణ గావించారు. అనంతరం అమ్మవార్లకు జలాభిషేకాలు, పంచామృతాభిషేకాలు, కుంకుమార్చన వంటి పూజలు గావించారు. అనంతరం భక్తులకు అన్నదానం చేపట్టారు.

ఎమ్మిగనూరురూరల్:మండలంలోని కలుగొట్ల గ్రామంలో గురువారం రాత్రి శ్రీ దుర్గాదేవి దేవాలయంలో కాత్యాయని దేవిగా అమ్మవారిని అలంకరించారు.

ఆదోని అర్బన్: మైసూర్ బేడలు, సగ్గుబియ్యం అలంకరణలో శ్రీ మహాయోగి లక్ష్మమ్మవ్వ, లక్ష్మి నారాయణస్వామి అలంకరణలో వాసవీమాత, గాయత్రీ అలంకారంలో ఫారెస్ట్‌లైన్ అంబాభవానీ మాత, కలర్ బియ్యం అలంకరణలో శ్రీ పేట వీరభద్రేశ్వరస్వామి, కాత్యాయినీ అలంకారంలో ఎంఎం కాలనీలోని వెలిసిన శ్రీ మాతా పరమేశ్వరిదేవి దర్శనమిచ్చారు.


కౌతాళంలో కాత్యాయని దేవిగా చౌడేశ్వరి దేవి

రంగపూజలో చిన్నారుల నృత్యం


కూచిపూడి నృత్యాన్ని ప్రదర్శిస్తున్న చిన్నారులు

ఆదోని అర్బన్: పట్టణ శివారులోని తిరుమలనగర్‌లో వెలిసిన శ్రీ వేంకటేశ్వరస్వామి ఆలయంలో శ్రీవారి బ్రహ్మోత్సవాల సందర్భంగా బుధవారం రాత్రి సాంస్కృతిక కార్యక్రమాలు జరిగాయి. శ్రీ గురుకృప కూచిపూడి నాట్యాలయ ఆధ్వర్యంలో రంగపూజ కార్యక్రమం నిర్వహించారు. చిన్నారులు తమ మొదటి కూచిపూడి నృత్యాన్ని ప్రదర్శించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పారిశ్రామికవేత్త దంపతులు విట్టా రమేష్, విట్టా రాధిక, ఆలయ ధర్మకర్త మాధవరెడ్డి, జానకమ్మ, మేనేజర్ ఈరన్న పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు చిన్నారులను వారు అభినందించారు.నృత్యాలయ గురువు వీరజ్‌రాయల్, భక్తులు పాల్గొన్నారు.

రేషన్ సక్రమంగా పంపిణీ చేయండి


డీలర్లతో మాట్లాడుతున్న తహసీల్దార్ శ్రీనివాసులు

నందవరం : పేదలకు అందించే రేషన్ సక్రమంగా పంపిణీ చేయాలని తహసీల్దార్ శ్రీనివాసులు సూచించారు. గురువారం స్థానిక రెవెన్యూ కార్యాలయంలో డీలర్లతో సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ లబ్ధిదారులకు స్మార్ట్ రేషన్ కార్డులు అందిస్తామని ఇందుకు డీలర్ల సహకారించాలన్నారు. అలాగే రేషన్ పంపిణీకి నూతన ఈ పాస్ మిషన్లు అందిచామని, సక్రమంగా వినియోగించుకోవాలని చెప్పారు. ఈ పాస్ మిషన్లలో సమస్యలుంటే తమ దృష్టికి తీసుకురావాలని కోరారు. ప్లాస్టిక్‌ను నివారిద్దామని పిలుపునిచ్చారు. ఆర్‌ఎస్ డీటీ మహేష్, ఆర్ఐ రవీంద్రరెడ్డి, కంప్యూటర్ ఆపరేటర్లు, డీలర్లు పాల్గొన్నారు.

పోలీసుల విస్తృత తనిఖీలు


బస్టాండ్ సమీపంలోని లాడ్జీలో తనిఖీలు చేసి బయటకు వస్తున్న టౌన్ ఎస్ఐ శ్రీనివాసులు


ఆర్టీసీ బస్టాండ్‌లో జాగిలంతో తనిఖీ చేస్తున్న పోలీసులు


తుంగభద్ర రైల్వే స్టేషన్‌లో తనిఖీ చేస్తున్న బాంబు స్క్వాడ్ పోలీసు బృందం

ఎమ్మిగనూరురూరల్: పట్టణంలోని ప్రధాన కూడళ్లు, బస్టాండ్, లాడ్జీల్లో గురువారం సాయంత్రం పట్టణ పోలీసులు జాగిలాలతో విస్తృతంగా తనిఖీలు నిర్వహించారు. పట్టణ ఎస్ఐ శ్రీనివాసులు మాట్లాడుతూ శాంతిభద్రల పరిరక్షణలో భాగాంగా ప్రధాన కూడళ్లతో పాటు లాడ్జీలు, బస్టాండ్‌లో తనిఖీలు చేసినట్లు చెప్పారు.

మంత్రాలయం రూరల్ : దసరా పండుగా సందర్భంగా మంత్రాలయంలో పోలీసు బృందాలు జాగిలం, బాంబు స్క్వాడ్ బృందాలతో గురువారం తనిఖీలు చేపట్టారు. సీఐ రామాంజులు, ఎస్ఐ విజయ కుమార్ నేతృత్వంలో పోలీసులు రాఘవేంద్ర స్వామి సర్కిల్ మీదుగా హోటళ్లు, పూర్వ వీధులు, మఠం ప్రాంగణంలో, షాపింగ్ కాంప్లెక్స్‌ల్లో, తుంగభద్ర రైల్వే స్టేషన్‌లో కూడా తనిఖీలు చేపట్టారు. రైల్వే స్టేషన్ మేనేజర్ సిద్ధారెడ్డి, హెడ్ కానిస్టేబుళ్లు రమణ, మల్లికార్జున, పీసీ సోమశేఖర్, పరమేష్ పాల్గొన్నారు.

విశ్వబ్రాహ్మణులు అన్ని రంగాల్లో రాణించాలి


కమ్మరి సంఘ నూతన అధ్యక్షుడిని సత్కరిస్తున్న దృశ్యం

ఎమ్మిగనూరుటౌన్: విశ్వబ్రాహ్మణులు అన్నిరంగాల్లో రాణించాలని ఏపీ కమ్మరి సంక్షేమ అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ పార్వతమ్మ అన్నారు. గురు వారం స్థానిక విశ్వబ్రాహ్మణ కార్యాలయ ఆవరణలో నూతనంగా ఎన్నుకున్న విశ్వబ్రాహ్మణ సంఘ తాలూకా అధ్యక్షుడు జాలవాడి శ్రీనివాసులుతో పాటు కార్యవర్గ సభ్యులను తృకరించి మాట్లాడారు. సంఘం నాయకులు గువ్వలదొడ్డి శ్రీనివాసులు,కంసలి రవికుమార్, రామాచారి.సూర్యనారాయణ, ఉరుకుందాచారి, రమేష్‌ఆచారి, హరి, మోహన్, టీచర్ రామాంజనేయులు,వెంకటేష్ ఆచారి పాల్గొన్నారు.

అట్టహాసంగా 'కాసం' షాపింగ్ మాల్ ప్రారంభం


జ్యోతిప్రజ్వలన చేస్తున్న నిధి అగర్వాల్, షాపింగ్‌మాల్ అధినేతలు

ఎమ్మిగనూరుటౌన్: స్థానిక శివ సర్కిల్‌లో గురువారం కాసం ఫ్యాషన్ మాల్ ప్రారంభోత్సవం అట్టహాసంగా నిర్వహించారు.కాసంఫ్యాషన్స్‌ను సినీనటి నిధిఅగర్వాల్, మాల్ డైరెక్టర్లు కాసం నమశ్శివాయ, మల్లికార్జున, కేదారినాథ్, కాసం శివప్రసాద్‌తో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. అనంతరం ఆమె షాపింగ్‌మాల్ కలియతిరిగి చీరలు,చిన్నారుల వస్త్రాలను పరిశీలించి సందడి చేశారు.మాల్ డైరెక్టర్లు మాట్లాడుతూ స్థానికులకేషాపింగ్‌మాల్‌లో ఉపాధినిస్తున్నామని చెప్పారు.

యువకుడిపై దాడి.. కేసు నమోదు

ఆదోని అర్బన్: పట్టణంలోని గోశారిజెండా వీధికి చెందిన ఓ యువకుడిపై దాడి చేసిన ముగ్గురిని అదుపులోకి తీసుకుని కేసు నమోదు చేసినట్లు త్రీటౌన్ సీఐ రామలింగమయ్య తెలిపారు. గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. యువకుడు తన ఇంటి వద్ద సెల్‌ఫోన్ చూస్తుండగా ఇన్‌స్టాగ్రామ్‌లో ఓ సీఎంకు చెందిన మార్ఫింగ్ ఫోటోను అనుకోకుండా వేరే గ్రూప్‌లోకి ఫార్వర్డ్ చేశాడు. ఆ పోస్టును చూసిన కొందరు వ్యక్తులు యువకుడికి ఫోన్ చేసి బెదిరించారు. ఈనెల 24న కార్వన్‌పేటలోని ఓ ప్రార్థనా మందిరం వద్దకు తీసుకెళ్లి వారికి నచ్చినట్లుగా చేయాలని బలవంతం చేశారు. ఇందుకు యువకుడు ఒప్పుకోకపోవడంతో దాడి చేశారని చెప్పారు. బాధితుడి ఫిర్యాదు మేరకు ఓ వర్గానికి చెందిన ముగ్గురిని అదుపులోకి తీసుకుని విచారిస్తున్నట్లు చెప్పారు. ఎవరైనా సోషల్ మీడియాలో రెచ్చగొట్టే వ్యాఖ్యలు, మెసేజ్‌లు షేర్ చేయరాదని సీఐ హెచ్చరించారు. కాగా..మరో వర్గం వ్యక్తుల ఫిర్యాదు మేరకు యువకుడిపై మూడో పట్టణ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేశామని పోలీసులు తెలిపారు.

ఇంటర్మీడియెట్ పరీక్ష ఫీజు చెల్లించండి

ఆదోని సెంట్రల్: ఇంటర్మీడియెట్ పరీక్ష ఫీజును చెల్లించడానికి బోర్డు అధికారులు షెడ్యూల్ విడుదలజేశారు. ఈ నెల 15వ తేదీ నుంచే చెల్లించాలని ఆదేశాలు జారీ చేశారు. అపరాధ రుసుము లేకుండా అక్టోబర్ 10వ తేదీ వరకు అవకాశం కల్పించారు. సమయానికి చెల్లించలేని పక్షంలో 11వ తేదీ నుంచి 21వ తేదీ వరకు రూ.1000 ఫైన్‌తో చెల్లించాల్సి ఉంటుందని ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ సంజన్న తెలిపారు.

ఫీజు చెల్లింపులు ఇలా..

ఒకేషనల్ కోర్సు చదువుతూ బ్రిడ్జి కోర్సు చేసే విద్యార్థులు బ్రిడ్జి కోర్సు సబ్జెక్టులకు పరీక్ష ఫీజుగా రూ.165 చెల్లించాల్సి ఉంటుంది. ఇంటర్మీడియెట్ మొదటి, రెండో సంవత్సరము జనరల్ లేదా ఒకేషనల్ కోర్సులను చదివే విద్యార్థులు థియరీ పరీక్ష నిమిత్తం రూ.600, జనరల్ కోర్సులు చదివే సైన్స్ విద్యార్థులు ప్రాక్టికల్స్ (సెకండియర్ విద్యార్థులు మాత్రం) రూ. 275 చెల్లించాలి. సెకండియర్ చదువుతూ ఫస్టియర్ ఫెయిలైన వారు రెండేళ్ల థియరీ ఫీజు రూ. 1200 చెల్లించాల్సి ఉంటుంది. ఒకేషనల్ కోర్సు చదువుతూ మొదటి, రెండో సంవత్సరం ప్రాక్టికల్స్ రాసే విద్యార్థులు రెండు సంవత్సరాలకు కలిపి రూ.550, బ్రిడ్జికోర్సు చదివే విద్యార్థులు రెండేళ్లకు గాను రూ. 330 చెల్లించాలి. ఇంప్రూమెంట్ కోసం ఆర్ట్స్ విద్యార్థు లు రూ. 1350, సైన్స్ విద్యార్థులు రూ.1600 ప్రకారం కట్టాల్సి ఉంటుందని వివరించారు.

ఆదోనిని జిల్లా చేయాలి


తహసీల్దార్‌కు వినతిపత్రం ఇస్తున్న దృశ్యం

ఎమ్మిగనూరుటౌన్: నీరు,నిధుల కేటాయిస్తూ ఆదోనిని జిల్లాగా ఏర్పాటు చేయాలని రాయలసీమ ప్రజా సంఘాల ఐక్య వేదిక నాయకులు నాగన్న, గణేష్, బతకన్న డిమాండ్ చేశారు.గురువారం ఐక్య వేదిక నాయకులు స్థానిక రెవెన్యూ కార్యాలయంలో తహసీల్దార్ శేషఫణికి డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని అందజేసి మాట్లాడారు. జిల్లాలోని పశ్చిమ ప్రాంతంలో డివిజన్ కేంద్రంగానున్న ఆదోనిని జిల్లా కేంద్రంగా చేస్తే కరువుతో పాటు వలసలను నివారించవచ్చన్నారు.ఎమ్మిగనూరు,మంత్రాలయం, ఆదోని,ఆలూరు,పత్తికొండ నియోజకవర్గాలు అన్ని విధాలుగా వెనుకబడ్డాయని తెలిపారు. పెండింగ్ ప్రాజెక్టులను పూర్తి చేయడంతో పాటు అభివృద్ధికి ప్రత్యేక నిధులు కేటాయించాలని కోరారు. నాయకులు స్వామిదాసు,ఉదయ్, ఖాజ,రఘు,రవి,జయన్న, శాంసన్ పాల్గొన్నారు.

చట్టాల గురించి తెలుసుకోవాలి


మాట్లాడుతున్న ఆదోని ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి అర్చన

ఆదోని రూరల్: ప్రతిఒక్కరూ చట్టాల గురించి తెలుసుకోవాలని ఆదోని ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి అర్చన అన్నారు. గురువారం సాయంత్రం పట్టణంలోని ఇందిరానగర్‌లో న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన జడ్జి మాట్లాడుతూ తల్లిదండ్రులు పిల్లలను బాగా చదివించుకోవాలని సూచించారు. చదువుతోనే మంచి భవిష్యత్ ఉంటుందన్నారు. అలాగే చట్టాలు, హక్కుల గురించి అవగాహన పెంచుకోవాలని చెప్పారు. సమస్యలను పెద్దల సమక్షంలో పరిష్కరించుకోవాలని, అవసరమైతే ఉచిత న్యాయ సలహా పొందాలని కోరారు. టూటౌన్ పోలీసులు, న్యాయవాదులు పాల్గొన్నారు.

పరిసరాల శుభ్రత అందరి బాధ్యత



పారిశుద్ధ్య కార్మికులను సన్మానిస్తున్న డీఎల్‌డీఓ బాలకృష్ణారెడ్డి


పారిశుద్ధ్య కార్మికులను సన్మానిస్తున్న ఎంపీడీఓ ఈశ్వరయ్య

మంత్రాలయం రూరల్ : పరిసరాల పరిశుభ్రత అందరి బాధ్యత అని డీఎల్‌డీఓ బాలకృష్ణారెడ్డి అన్నారు. గురువారం స్థానిక పంచాయతీ కార్యాలయంలో స్వచ్ఛతా హీ.. సేవ కార్యక్రమంలో భాగంగా గ్రామ సర్పంచ్ తెల్లబండ్ల భీమయ్య ఆధ్వర్యంలో పారిశుద్ధ్య కార్మికులను సన్మానించారు. అనంతరం ఎంపీడీఓ, అధికారులతో సమావేశం నిర్వహించి ఓడీఎఫ్ గ్రామాలుగా ప్రకటించిన వాటిల్లో మరుగుదొడ్ల వినియోగంపై అవగాహన కల్పించాలని సూచించారు. ఎంపీడీఓ నూర్జహాన్, పీహెచ్‌సీ డాక్టర్లు సురేష్, సుస్మిత, ఈఓపీఆర్డీ ఉపేంద్రా రెడ్డి పాల్గొన్నారు.

ఆదోని రూరల్: ప్రతిఒక్కరూ పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని సర్పంచ్ అల్లమ్మగారి సరళమ్మ, అల్లమ్మగారి పురుషోత్తంరెడ్డి సూచించారు. గురువారం మండలంలోని నారాయణపురం గ్రామంలో సర్పంచ్ ఆధ్వర్యంలో మురుగు కాలువలను శుభ్రం చేయించారు.

కోసిగి: స్థానిక మేజర్ గ్రామ పంచాయతీ పరిధిలో పనిచేస్తున్న పారిశుద్ధ్య కార్మికులు-క్లాప్ మిత్రలను గురువారం ఘనంగా సన్మానించారు. ఎంపీడీఓ ఈశ్వరయ్య, సర్పంచ్ అయ్యమ్మ ఆధ్వర్యంలో స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమంలో భాగంగా ముందుగా పారిశుద్య కార్మికులతో ర్యాలీ నిర్వహించి, ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం కార్మికులను సన్మానించారు.

మొరాయించిన బస్సు


బస్సును తోస్తున్న ఆర్టీసీ ఉద్యోగులు

ఆదోని సెంట్రల్: పట్టణంలోని ప్రధాన రహదారి నుంచి డిపోలోకి వెళ్లడానికి గురువారం ఓ బస్సు మొరాయించింది. ప్రయాణికులను బస్టాండ్ సమీపంలోని రహదారిపై దించి డిపోలోకి వెళ్లే క్రమంలో స్టార్ట్ చేయబోగా.. ఫలితం లేకపోయింది. దీంతో ఆర్టీసీ ఉద్యోగులు బస్సును డిపోలోకి తోసుకెళ్లారు.

రూరల్ ఎస్ఐకి ఉత్తమ సేవా అవార్డు

ఎమ్మిగనూరురూరల్: స్థానిక రూరల్ ఎస్ఐ శ్రీనివాసులు, పట్టణ పోలీస్‌స్టేషన్‌లో ఏఎస్ఐ కిష్టప్పనాయక్ గురువారం జిల్లా ఎస్పీ విక్రాంత్‌పాటిల్ నుంచి ఉత్తమ సేవా అవార్డు అందుకున్నారు. కార్యక్రమంలో డీఎస్పీ ఎంఎన్ భార్గవి ఉన్నారు.


జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ నుంచి అవార్డు అందుకుంటున్న రూరల్ ఎస్ఐ శ్రీనివాసులు